ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఓం శ్రీ మాత్రే నమః ఓం శ్రీ శివాయ గురవే నమః

# రుక్మిణీ కళ్యాణ లేఖ

1. ఏ నీ గుణముల కర్ణేంద్రియంబులు సోక
దేహ తాంపబులు తీరిపోవు
ఏ నీ శుభాకార మీక్షింప కన్నుల
కఖిలార్థ లాభంబు కలుగుచుండు
ఏ నీ చరణ సేవ లే ప్రొద్దు చేసిన
భువనోన్న తత్వంబు పొందకలుగు
ఏ నీల సన్నామమే ప్రొద్దు భక్తితో
దడవిన బంధ సంతతులు వ్రాయు
అట్టి నీ యందు నా చిత్త మనవరతము
నచ్చియున్నది నీ యాన నాన లేదు
కరుణజూడుము కంసారి, ఖల విదారి
శ్రీయుతాకార! మానినీ చిత్తచోర

2. ధన్యున్, లోక మనోభిరామ, కుల విద్యారూప తారుణ్యా సౌ
జన్య, శ్రీ బలదాన శౌర్య కరుణా సంశోభితున్, నిన్నే
కన్యల్ కోరరు? కోరదే ముసు రమాకాంత లలామంబురా
జన్యా నేకప సింహ! నా వలననే జన్మించినే మోహముల్

3. శ్రీయుత మూర్తి యో పురుష సింహమ, సింహము పాలిసొమ్ము
గోమాయువు గోరుచందమున మత్తుడు, చైద్యుడు, నీ పదాంబు
ధ్యాయిని యైన నన్ను వడిదా గొనిపోయెద నంచునున్న వా
డా యథమాథమం డెరుగ డద్భుతమైన భవ త్ప్రతాపమున్

4. వ్రతముల్, దేవ గురు ద్విజన్మ బుధసేవల్ దానధర్మాదులన్
గత జన్మంబుల నీ శ్వరున్ హరి జగత్కల్యాణు గాంక్షించి చే
సితి నేనిన్, వసుదేవ నందనుడు, నా చిత్తేశుడౌగాకని
ర్జితులై పొందురుగాక సంగరములో చేదీశముఖ్యాధముల్

5. అంకిలి సెప్పలేదు చతురంగ బలంబుల తోడనెల్లియో
పంకజనాభ! నీవు శిశుపాల జరాసుతులన్ జయించి, నా
వంకకు వచ్చి రాక్షస వివాహమున్ భవదీయశౌర్యమే
యంకువసేసి! కృష్ణ! పురుషోత్తమ! చే కొనిపొమ్ము వచ్చెదన్

6. లోపలి సౌధంబులో వర్తింపగ
తే వచ్చునే, నిన్ను తెత్తునేని
కావలి వారల కల బంధువుల జంపి
కాని తేరాదని కమలనయన
భావించితేని నుపాయంబు సెప్పెద
నాలింపు కులదేవ యాత్ర జేసి
నగరంబు వెలువడినగజాతకునుమ్రొక్క
బెండ్లికి మునుపడ పెండ్లికూతురు
నెలమి మావారు పంపుదు రేను నట్లు
పురము వెలువడి యేతించి భూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు ఆ సమయమందు
వచ్చి కొని పొమ్ము నన్ను న వార్యచరిత

7. ఘనులాత్మీయ తమోనివృత్తి కొరకై గౌరీ శుమర్యాద
ఎవ్వని పాదాంబుజ తోయమందు మునగన్ వాంఛించినట్టినీ
యమకంపన్ విలసింపనేని వ్రతచర్యన్, నూరుజన్మంబులన్
నిన్నే జింతించుచు ప్రాణముల్ విడచెదన్ నిక్కంబు ప్రాణేశ్వరా!

8. ప్రాణేశ! నీ మంజు బాషలు వినలేని
కర్ణరంధ్రముల కలిమియేల
పురుషరత్నము ! నీవు భోగింపగా లేని
తనులత వలని సౌందర్యమేల
భువన మోహన! నిన్ను పొడగానగా లేని
చక్షు రింద్రియముల సత్వమేల
దయిత! నీ యధరామృతం బానగా లేని
జిహ్వాకు ఫలరస సిద్ధి యేల
నీ రజాతనయన! నీ వనమాలికా
గంధమబ్బలేని ఘ్రాణమేల
ధన్యచరిత! నీకు దాస్యంబు సేయని
జన్మయేల? యెన్ని జన్మములకు?

9. నమ్మితి నామనంబున సనాతములైన యుమామహేశులన్
మిమ్ము పురాణ దంపతుల మేలు భజింతు కదమ్మ! మేటి పె
ద్దమ్మ, దయాంబురాశివి గదమ్మ, హరింబతి సేయుమమ్మనిన్
నమ్మిన వారి కెన్నడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ!

# సర్వదేవకృత శ్రీ లక్ష్మీ స్తోత్రమ్

క్షమస్వ భగవత్యంబ క్షమాశీలే పరాత్పరే
శుద్ధసత్త్వ స్వరూపే చ కోపాది పరివర్జితే 1

ఉపమే సత్త్వసాధ్వీనాం దేవీనాం దేవపూజితే,
త్వయా వినా జగత్సర్వం మృత్యుతుల్యం చ నిష్ఫలం 2

సర్వ సంపత్స్వరూపత్వం సంతుష్టా సర్వరూపిణీ,
రామేశ్వర్యధిదేవీ త్వం త్వత్కళా స్సర్వయోషితః 3

కైలాసే పార్వతీ త్వంచ క్షీరోధే సింధుకన్యకా,
స్వర్గేచ స్వర్గలక్ష్మీస్త్వం మర్త్యలక్ష్మీ శ్చ భూతలే 4

వైకుంఠే చ మహాలక్ష్మీర్దేవదేవీ సరస్వతీ,
గంగా చ తులసీ త్వం చ సావిత్రీ బ్రహ్మలోకగా 5

కృష్ణ ప్రాణాధిదేవీ త్వం గోలోకే రాధికా స్వయం
రాసే రాసేశ్వరీ త్వం చ బృందా బృందావనే 6

కృష్ణ ప్రియాత్వం భాండీరే చంద్రా చందనకాననే
విరజా చంపకవనే శతశృంగే చ సుందరీ 7

పద్మావతీ పద్మవనే మాలతీ మాలతీవనే
కుందదంతా కుందవనే సుశీలా కేతకీవనే 8

కదంబమాలా త్వం దేవీ కదంబ కాననేపి చ
రాజ్యలక్ష్మీ రాజగేహే గృహలక్ష్మీర్గృహేగృహే 9

ఇత్యుక్త్వా దేవతా స్సర్వే మునయో మనవస్తథా
రురు దుర్నమ్ర వదనాశ్శుష్క కంఠోతాలుకాః 10

ఇతి లక్ష్మీస్తవం పుణ్యం సర్వదేవైః కృతం శుభం,
యః పఠేత్ప్రా తరుత్థాయ సవై స్సర్వం లభేద్ధ్రు వం 11

అభార్యో లభతే భార్యాం వినీతాం ససుతాంసతీమ్
సుశీలాం సుందరీం రమ్యా మతిసుప్రియవాదినీమ్ 12

పుత్రపౌత్రవతీం శుద్ధాం కులజాం కోమలాం వరామ్,
అపుత్రోలభతే పుత్రం వైష్ణవం చిరంజీవినమ్ 13

పరమైశ్వర్య యుక్తం చ విద్యావంతం యశస్వినమ్
భ్రష్టరాజ్యో లభేద్రాజ్యం భ్రష్టశ్రీ ర్లభతే శ్రియమ్ 14

హతబంధుర్లభే ద్బంధుః ధనభ్రష్టో ధనంలభేత్
కీర్తిహీనో లభేత్కీర్తిం ప్రతిష్ఠాం చ లబేద్ధ్రువమ్ 15

సర్వ మంగళదం స్తోత్రంశోక సంతాప నాశనమ్
హర్షానందకరం శశ్వద్ధర్మ మోక్ష సుహృత్ప్రదమ్ 16

---


*With best compliments from*

**Bhaarateeya Samskritika Peetham**

**&**

**World Telugu Federation**

Chennai